క్లుప్తంగా

బెల్ట్ దుకాణాలు మూసివేయాలి

కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కల్యాణ్‌నాయక్

తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి 23 వ వార్డులో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల వెలవడానికి తోడు కల్తీ మద్యం ఏరులై పారుతోందని కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ రమావత్ కల్యాణ్ నాయక్ ఆరోపించారు. ఆదివారం ఆయన వార్డులోని పలు కాలనీలలో ఉన్న బెల్ట్ షాపులను కాలనీ వాసులతో కలిసి వెళ్లి మూసివేయాలని ఆదేశించారు. కల్తీ మద్యం వల్ల యువత, పెద్దలు మద్యానికి బానిసలుగా మారుతున్నారని వెంటనే వాటిని మూసివేయాలని.. ఇక మీదట అమ్మకాలు కొనసాగిస్తే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షుడు మన్మోహన్ సింగ్, లక్ష్మీనగర్ కాలనీ అధ్యక్షుడు దశరథ నాయక్, సుందరయ్య నగర్ కాలనీ అధ్యక్షుడు రమావత్ బోడియా, కాలనీవాసులు శ్రీనినాయక్, రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ శిక్షణ తరగతులకు కడ్తాల్ సర్పంచ్



లక్ష్మీనర్సింహారెడ్డి, సర్పంచ్

కడ్తాల్: తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 'గ్రామీణ విద్యా సంస్థల అభివృద్ధిలో స్థానిక సంస్థల భాగస్వామ్యం' అనే అంశంపై ఈనెల 13న ఏర్పాటు చే యనున్న ప్రాంతీయ స్థాయి శిక్షణ తరగతులకు కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం కడ్తాల్ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి మాట్లాడుతూ.. సోమవారం హైదరాబాద్‌లోని విశ్వేశ్వరయ్య ఆడిటోరియంలో ఒ క్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ తరగతులకు త నతో పాటు జిల్లాలో పలువురు సర్పంచ్‌లు, కా ర్యదర్శులు ఎంపిక కావడం జరిగిందని తెలిపా రు. తన ఎంపికకు సహకరించిన జిల్లా పంచాయతీరాజ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డితో పాటు, సంబంధిత అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదాన శిబిరానికి స్పందన



రక్తదానం చేస్తున్న యువకులు

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవుని పడకల్‌లో శతాబ్ధి టౌన్‌షిప్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఆదివారం ఈ శిబిరాన్ని రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్, నరసింహారెడ్డి, శతాబ్దిటౌన్‌షిప్ ప్రొప్రైటర్ శ్రీనివాసురెడ్డి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో 65 మంది యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ తిరుపతి, సత్యం, ఎలమందారెడ్డి, యాదయ్య, మల్లేష్, అంజిరెడ్డి, అంజయ్య, రవి పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం

తలకొండపల్లి: మండల పరిధిలోని దేవునిపడకల్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి రథోత్సవం ఆదివారం తెల్లవారుజామున కనుల పండువగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై రథోత్సవంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీశైలం, ఉప సర్పంచ్ తిరుపతి, శతాబ్ధి టౌన్‌షిప్ యాజమాని శ్రీనివాస్ రెడ్డి, ఆలయ చైర్మన్ రాజ్‌కుమార్‌రెడ్డి, ఈఓ మోహన్‌రావు, నాయకులు సత్యం, ఆంజనేయులు, రవి, కృష్ణ, లక్ష్మయ్య, స్వామి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

భద్రగిరి శివాలయ నిర్మాణానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న గిరిజన గురువులు

కడ్తాల్: మండల పరిధిలోని నార్లకుంటతండాలో భద్రగిరి శివాలయ నిర్మాణానికి గిరిజన కులగురువులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం భూమిపూజ చేశారు. ఆలయాల నిర్మాణంతో భక్తిభావం పెంపొందుతుందని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రేఖ్యానాయక్, రెడ్యానాయక్, తులసీరాం, రమేశ్, శంకర్, బాబా, శ్రీను, హరి, రమేశ్‌నాయక్, బీచ్యా బాటజీ, బాబులాల్ ఉన్నారు.

ఆమనగల్లులో టీడీపీ కార్యాలయం ప్రారంభం

ఆమనగల్లు: తెలుగుదేశంపార్టీ బలోపేతానికి టీడీపీ నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి యాదీలాల్ కోరారు. ఆమనగల్లు పట్టణంలో ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. టీడీపీ నాయకులు సత్యం, మల్లయ్య, నర్సింహులు, భాస్కర్, పంచాక్షరి, శ్రీనాథ్, పద్మనాభం, బాబా, పెంటయ్య, హేమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

మారనున్న రూపురేఖలు

- అభివృద్ధి దిశగా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ
- త్వరలో మరో రూ.9 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు



ఇబ్రహీంపట్నం మున్సిపల్ కార్యాలయం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా శరవేగంగా పయనిస్తోంది. ఇప్పటికే చేపట్టిన పనులకు త్వరలో మరో రూ.9 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నల్లా కనెక్షన్ల కార్యక్రమం కొనసాగుతుంది. పైపులైన్ల నిర్మాణం కోసం దెబ్బతిన్న రోడ్లను తిరిగి వేస్తున్నారు. యేళ్లుగా మంచినీరు సరిగా రాని, నల్లా కనెక్షన్లు లేనివారికి ఈ పథకం ద్వారా ఆయా సమస్యలు పరిష్కారమౌతున్నాయి. మరికొన్ని బస్తీల్లో మిషన్ భగీరథ నల్లా కనెక్షన్ల పనులు కొనసాగుతున్నాయి. అదేవిధంగా అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం, అంబేడ్కర్, బాబుజగ్జీవన్‌రాం భవనాల నిర్మాణాల పనులు జరుగుతున్నాయి.

టీయూఎఫ్ఐడీసీ నిధులతో..

మున్సిపాలిటీకి టీయూఎఫ్ఐడీసీ కింద రూ.5 కోట్లు మంజూరయ్యాయి. ఈ పథకం ఫస్టు ప్యాకేజీ కింద రూ.3.75 కోట్లు, సెకండ్ ప్యాకేజీ కింద రూ.75 లక్షలు, 3వ ప్యాకేజీ కింద రూ.50 లక్షలు విడుదల కానున్నాయి. ఈ నిధులతో సాగర్ రోడ్డు నుంచి ఖానాపూర్ వరకు రూ.50 లక్షలతో బీటీ రోడ్డు, తాళ్ల బక్కయ్య ఇంటి నుంచి ఖాజా బాయి ఇంటి వరకు రూ.60 లక్షలతో సీసీ రోడ్డు, పోస్టాఫీసు నుంచి కల్లు కంపౌండ్ వరకు రూ.13 లక్షలతో సీసీ రోడ్డు, ప్రభుత్వాస్పత్రి నుంచి పోచమ్మ దేవాలయం వరకు రూ.28 లక్షలతో సీసీ రోడ్డు, పాత పోలీస్ స్టేషన్ నుంచి తాళ్ల బక్కయ్య ఇంటి వరకు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మించనున్నారు. అలాగే ఓసీ కమ్యూనిటీ హాల్ నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు రూ.15 లక్షలతో సీసీ రోడ్డు, లైబ్రెరీ నుంచి రిజిస్ట్రేషన్ ఆఫీస్ వరకు రూ.50 లక్షలతో సీసీ రోడ్డు, హెచ్‌పీ పెట్రోల్ బంకు నుంచి త్రిశక్తి టెంపుల్ వరకు రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, మహంకాళీ టెంపుల్ కామన్ నుంచి రిజిస్ట్రేషన్ ఆఫీసు మీదుగా హనుమాన్ టెంపుల్ వరకు రూ.45 లక్షలతో సీసీ రోడ్డు, బాలికల ఉన్నత పాఠశాల మంచాల రోడ్డు నుంచి సాగర్ రోడ్డు వరకు రూ.40 లక్షలతో సీసీ రోడ్డు, కొండిగారి రాములు ఇంటినుంచి కుంట యాదిరెడ్డి ఇంటి వరకు రూ.30 లక్షలతో సీసీ రోడ్డు, నారాయణరెడ్డి ఇంటి నుంచి మర్రికంటి బాల్‌రెడ్డి ఇంటి వరకు రూ.34 లక్షలతో సీసీ రోడ్డు, రూ.25 లక్షలతో విజయ టాకీస్ నుంచి గర్కొని బావి వరకు డ్రైయిన్ పైపులైన్ నిర్మాణాలను చేపట్టనున్నారు. ఈ మేరకు కౌన్సిల్ ఆమోదం పొందినట్లు సమాచారం. కాగా టీయూఎఫ్ఐడీసీకి కింద మంజూరైన నిధులను తిరిగి మున్సిపాలిటీ చెల్లించాల్సి వుంటుంది.

మరో రూ.4 కోట్లతో..

జిల్లా మినరల్ ఫౌండేషన్ ట్రస్టు (మైన్స్)కింద రూ.43 లక్షలు మంజూరయ్యాయి. సీసీరోడ్డు, ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, వాటర్ సంపు, తాటిఖానా చెక్ డ్యాం మరమ్మతులకు ఆయా నిధులను హెచ్చించనున్నారు. ఇదిలావుంటే ఎల్ఆర్ఎస్, బీఆర్ఎస్ స్కీం కింద మున్సిపాలిటీకి రూ. 3.50 కోట్ల ఆదాయం సమకూరింది. వాటితో సీసీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తదితర మౌలిక సదుపాయాలను కల్పించనున్నారు. ఈ పనులను త్వరితగతిన పూర్తిచేస్తే మున్సిపాలిటీ స్వరూపమే మారిపోతుందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజలు సహకరించాలి



మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటికి నల్లా కనెక్షన్, ప్రధాన రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రూ.9 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నాం. పట్టణంలోని ప్రధాన రోడ్లన్నీ సీసీ రోడ్లుగా తీర్చిదిద్దుతున్నాం. శరవేగంగా మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతోంది. ప్రజలు సహకరించాలి.

– ఎండీ యూసుఫ్, కమిషనర్, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ

యువత సమాజ సేవలో పాల్గొనాలి

సీనియర్ న్యాయవాది రఘునాథ్



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న రఘునాథ్

కడ్తాల్: సమాజ సేవలో యువజన సంఘాలు భాగస్వాములు కావాలని సమాజ అభివృద్ధి తోడ్పాటు నందించాలని, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వి.రఘునాథ్ అన్నారు. యువజన సంఘాల ఐక్యవేదిక, వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాఘవేందర్, వైస్ ఎంపీపీ ఆనంద్‌తో కలిసి ఆదివారం ఆయన ప్రారంభించారు. యువకులు ప్రజా చైతన్య కార్యక్రమాలతో పాటు, పేద ప్రజలకు సేవలందించాలని సూచించారు. అంతకు ముందు మండల కేంద్రంలో అంబేడ్కర్, పూలే, సావిత్రీబాయి పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ అధ్యక్షుడు మాధవులు, సర్పంచ్ శంకర్, రైతుబంధు మండల కోఆర్డినేటర్ వీరయ్య, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, ఎంపీటీసీలు లచ్చిరామ్‌నాయక్, మంజుల చంద్రమౌలి, ఉపసర్పంచ్ రామకృష్ణ, అంబేడ్కర్ యువజన సంఘాల మండల అధ్యక్షుడు సిద్దిగారి దాస్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి రవి, బీజేపీ మండల అధ్యక్షుడు మాన్య, వార్డుసభ్యులు, నాయకులు మోహన్‌రెడ్డి, మహేశ్, భిక్షపతి, మల్లయ్య, మమత శ్రీను, జయమ్మ, రాంచంద్రయ్య, ఇర్షాద్, లక్ష్మీనారాయణ, జంగయ్య, బీక్యానాయక్, జంగం వెంకటేశ్, చంద్రశేఖర్, మహేశ్, కాలే వెంకటేశ్, శ్రీనునాయక్, కుమార్, శివ, చెన్నయ్య, ప్రశాంత్, శ్రీరాములు, వగ్గు మహేశ్, మల్లేశ్, రాజేశ్ తదితరులు ఉన్నారు.

పాదయాత్రకు స్పందన బాగుంది

మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీపాష



కేక్ కట్‌చేసిన ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

మంచాల: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రగతి నివేదన పాద యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందని బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డీ.జానీ పాష అన్నారు. ఆదివారం ప్రశాంత్ కుమార్‌రెడ్డి నిర్వహించిన పాదయాత్ర 50వ రోజు పూర్తిచేసుకోవడంతో కేక్ కట్ చేసి ఆయనను ఘనాంగా స్మనానించారు. జనవరి 22న యాచారం మండలం నందివరపర్తి గ్రామంలో ప్రారంభమైన ప్రగతి నివేదన పాదయాత్ర 4 మండలాల్లో, 3 మున్సిపాలిటీల్లో, 83 గ్రామాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. నేటికి 636 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి అయ్యిందన్నారు. నిర్విరామంగా 50 రోజులు పాదయాత్ర కొనసాగడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో బంటి యూత్ ఫోర్స్ సభ్యులు వినయ్‌రెడ్డి, నిట్టు జగదీష్, బొట్టు ప్రవీణ్‌నాయక్, జీవన్‌రెడ్డి, సురేష్, నిఖిల్‌గౌడ్, కరుణాకర్ పాల్గొన్నారు.

మైనింగ్ భూమిని కేటాయించండి

ఎమ్మెల్యేకు వడ్డెర కులస్తుల వినతి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తుర్కయంజాల్: వడ్డెర కార్మికుల హక్కులు, కుల వృత్తిని కాపాడటంతో పాటు వారి జీవనోపాధి కొరకు మైనింగ్ భూమిని కేటాయించాలని కోరుతూ పలువురు ఆదివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడ రెవెన్యూ సర్వే నంబర్ 774లోని 4 ఎకరాల ప్రభుత్వ భూమిని వడ్డెర కులస్తులకు హక్కులు కల్పించేలా చూడాలని కోరారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే చెప్పినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పి.శివ కుమార్, వడ్డెర సంఘం అధ్యక్షుడు పల్లపు శివ కుమార్, సభ్యులు ఆంజనేయులు, జంగయ్య, విఘ్నేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఆమనగల్లులో ఘనంగా 'జల్సా'



మతగురువులను సన్మానిస్తున్న నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని కల్యాణి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం మదర్సా దారుల్ ఉలుం అన్వరే ముస్తఫా ఆధ్వర్యంలో జల్సా నిర్వహించారు. మదర్సా ప్రిన్సిపాల్ మౌలానా అబ్దుల్ కరీం ఆధ్వర్యంలో నిర్వహించిన జల్సాలో ముఖ్యఅతిథులుగా అల్హజ్ సయ్యద్ రవూఫ్ అలీఖాద్రి ముల్తానీ సాహెబ్, అల్హజ్ మహ్మద్ తస్లీం అన్సారి ఖాద్రీ సాహెబ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మదర్సా విద్యార్థులు ఖురాన్ పఠనం పూర్తిచేసి హాఫీజ్‌ఖురాన్ అయ్యారు. అనంతరం మదర్సా విద్యార్థులు షోయబ్ అక్బర్ విద్యార్థుల తల్లిదండ్రులను, మతగురువు అబ్దుల్ కరీంను ముఖ్య అతిథులు ఘనంగా సత్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఇస్లాం మత పవిత్రగ్రంథం ఖురాన్‌ను పూర్తిగా అర్థం చేసుకుని అందులోని మంచిని పదిమందికి బోధించడానికి సంసిద్ధం కావడం అభినందనీయమని అన్నారు. మదర్సాలో ధార్మిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు హాఫీజ్ఎఖురాన్ పూర్తిచేయడం సంతోషకరమని అన్నారు. అనంతరం విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో మదర్సా అధ్యక్షుడు సయ్యద్ ఖలీల్, స్థానిక నాయకులు మహబూబ్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం

టీసీపీఐ ప్రధాన కార్యదర్శి వెంకటస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటస్వామి

హయత్‌నగర్: ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంతో పాటు ఇష్టానుసారంగా ధరలను పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధిచెప్పాలని తెలంగాణా కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి సుదమల్ల వెంకటస్వామి ఆరోపించారు. ఆదివారం హయత్‌నగర్‌లో జరిగిన రంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ ఖాళీగా ఉన్న సుమారు రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేయలేదని, నిరుద్యోగ భృతి, డబుల్ బెడ్‌రూం ఇళ్లలు ఇవ్వలేదని, కొత్తగా రేషన్ కార్డులు, పింఛన్లు రాలేదని అన్నారు. ధరణి పోర్టల్ ద్వారా చాలామంది రైతులు తమ భూములపై హక్కులను కోల్పోయారని ధరణిని సరిచేయాలని, ఇండ్ల స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇవ్వాలని, అర్హులైన పేదలకు 60 గజాల చొప్పున ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి కొంతం మాధవరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పిట్ల మహేశ్వర్, శేఖర్, నరేందర్‌గౌడ్, నీలమ్మ, రాములు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఉపాధ్యాయులతో జెడ్పీహెచ్ఎస్ 1995-96 బ్యాచ్ విద్యార్థులు

అబ్దుల్లాపూర్‌మెట్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కవాడిపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1995–96వ విద్యాసంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. దాదాపు 27ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకేచోట కలిసి జ్ఞాపకాలను నెమరువేసుకోవడంతో పాటు కష్ట సుఖాలను పంచుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను సత్కరించారు. అనంతరం ఆటపాటలతో అందరూ ఉత్సాహంగా గడిపారు.

ఎమ్మెల్సీ పోలింగ్‌కు సర్వం సిద్ధం

- ఇప్పటికే కేంద్రాలకు చేరుకున్న సిబ్బంది
- సోమవారం ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్
- బూత్‌ల వద్ద 144 సెక్షన్ అమలు



ఇబ్రహీంపట్నం పోలింగ్ కేంద్రంలో సిబ్బంది

ఇబ్రహీంపట్నం: సోమవారం జరిగే మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లను ఆదివారం అధికారులు పరిశీలించారు. ఇబ్రహీంపట్నం మండలం మొత్తానికి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో 197 మంది టీచర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వివిధ కారణాల వలన మరో 30 చెల్లని ఓట్లను తొలగించారు. ఆదివారం సాయంత్రమే పోలింగ్ కేంద్రానికి సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్‌తోపాటు గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నంలోని పోలింగ్ కేంద్రాన్ని ఏసీపీ ఉమామహేశ్వరావు సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. బందోబస్తును పటిష్టం చేయాలన్నారు.

144 సెక్షన్ అమలు..

ఇబ్రహీంపట్నం రూరల్: సోమవారం జరగనున్న మహబూబ్‌నగర్–రంగారెడ్డి–హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలో పోలింగ్ బూత్ నంబర్ 60ని స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాలలో ఏర్పాటు చేశారు. మొత్తం ప్రభుత్వ, ప్రైవేటు ఓటర్లు 217 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది.

ఏర్పాట్లు పూర్తి..

ఆమనగల్లు: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఆమనగల్లులో అధికారులు ఏర్పాట్లు పూర్తిచేశారు. పట్టణంలో సోమవారం నిర్వహించే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేశారు. ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఆమనగల్లు పోలింగ్ కేంద్రంలో 99 ఓట్లు ఉన్నట్లు సెక్టోరియల్ అధికారి వెంకట్రాములు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

ఇబ్రహీంపట్నం రూరల్: నిరుపేదలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం తులేకలాన్ గ్రామానికి చెందిన కావాలి లక్ష్మమ్మ సత్తయ్య దంపతులు అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.7వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీరప్ప, పాండు, శివ, బన్నీ, వెంకటేష్, సాయి, దాసు, నర్సింహ, గణేష్ , ప్రవీణ్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు..

కడ్తాల్: మండల కేంద్రానికి చెందిన ఎగిరిశెట్టి సత్యనారాయణ శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీనర్సింహారెడ్డి, యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్ ఆదివారం ఉదయం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సత్యనారాయణ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబానికి సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి రూ.5 వేలు, యువజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేందర్ రూ.3 వేలు బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందించారు. పరామర్శించిన వారిలో ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, నాయకులు ఉన్నారు.

గ్రామసభల ద్వారా అర్హులను ఎంపిక చేయండి

బీజేపీ నేత యాదయ్య

యాచారం: దళితబంధు పథకం కింద అర్హులైన వారిని ప్రాధాన్యత కింద గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర నాయకుడు నాగని యాదయ్య ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. దళిత కుటుంబాలకు మొత్తం దళిత బంధు పథకం వర్తింపుజేయాలని డిమాండ్ చేశారు. రెండో విడత కింద అర్హులైన పేదలను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు దళితబంధు పథకం ఇప్పిస్తామని దళితుల్లో ఆశలు కలిగిస్తున్నారని అన్నారు. ఈ విషయంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

జీపుయాత్రను జయప్రదం చేయండి

జిల్లా వృత్తిదారుల సంఘం నాయకుడు యాదయ్య



సమావేశంలో మాట్లాడుతున్న యాదయ్య

మంచాల: ఈనెల 16న యాచారం మండలంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జీపుయాత్ర ప్రారంభమవుతుందని జిల్లా వృత్తిదారుల సంఘం నాయకుడు పగుడాల యాదయ్య అన్నారు. ఆదివారం మంచాల మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సంఘాల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వృత్తిదారులు, వివిధ అసంఘటిత రంగాల్లో పని చేసే కార్మికులు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జీపుయాత్ర సాగుతుందన్నారు. యాత్రలో ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రావుల జంగయ్య, ప్రజాసంఘాల నాయకులు శ్యాంసుందర్, యాదయ్య, జంగయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల సమగ్రాభివృద్ధికి కృషి



శ్రీనివాస్‌గుప్తాను సన్మానిస్తున్న నాయకులు

యాచారం: ఆర్యవైశ్య సంఘం యాచారం మండల అధ్యక్షుడిగా మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన వీర బొమ్మల శ్రీనివాస్‌గుప్త ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాల్ కేంద్రంలోని ఊరె యాదయ్య ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు జరిగాయి. ఎన్నికల నిర్వాహకులుగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్‌గుప్తా, జిల్లా కోశాధికారి కిరణ్‌గుప్తా వ్యవహరించారు. వీర బొమ్మల శ్రీనివాస్‌గుప్తాను నాలుగో సారి ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం, అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీందర్‌గుప్తా, మురళీకృష్ణ, నారాయణ, యాదగిరి, సురేష్, లక్ష్మణ్‌గుప్త పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణానికి చేయూత



మెటీరియల్ అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

ఆమనగల్లు: మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న పలు ఇళ్ల నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చేయూతనందించింది. అవురుపల్లి గ్రామంలో ఇళ్లు నిర్మించుకుంటున్న అనిత, అంజయ్య, చంద్రయ్య, లక్ష్మయ్య, యాదయ్య, వెంకటయ్య, వేణు ఇళ్ల నిర్మాణాల కోసం అవసరమైన మెటీరియల్‌ను ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ సమకూర్చగా స్థానిక నాయకులు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణగౌడ్, స్థానిక నాయకులు వెంకటయ్యగౌడ్, సురేశ్‌గౌడ్, లక్ష్మయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.